# పగిలిన అద్దం



కెనడా దేశంలోని పెద్ద నగరాలలో ఒకటైన 'టొరాంటో' అది.

చలికాలం. సాయంత్రం అయిదు గంటలకే చీకట్లు కమ్ముతున్నాయి.

రెండు రోజులుగా 'స్నో' కురుస్తూనే ఉంది, విడతెరిపి లేకుండా.

జాగ్రత్తగా కారు డ్రైవ్ చేసుకుంటూ ఇంటికి వస్తున్నాడు మధు.

కారు లోపల 'ఎలక్ట్రికల్ హీటింగ్' ఉంది. మధు ఒంటిమీద ఉన్నిదుస్తులు ఉన్నాయి. అయినా చలి అనిపిస్తున్నది అతనికి.

ఇంటికి వెళ్ళేసరికి నిర్మల ఎదురు వస్తుంది. కోటూ, బూటూ విప్పేసి, నిర్మలకు ఒక చిన్న ముద్దు ఇచ్చేసి, ఒప్పుకుంటే ఒక్కసారి దగ్గరకు తీసుకొని ఆ పైన తనతో కబుర్లాడుతూ కూర్చుంటే కాని వదలదు ఈ చలి. నవ్వుకున్నాడు మధు.

నిర్మలను పెళ్ళి చేసుకోక ముందు దాదాపు ఎనిమిది నెలల క్రితం— చలి కాలంలో ఇంటికి వెళుతూనే విస్కీ తీసుకునే వాడు తను. గొంతులో చిన్నగా మండినట్లయి, కడుపులో నుంచి వచ్చే వెచ్చ

## శ్యామల

దనం శరీరమంతా నిండి, హాయిగా అనిపించేది. ఆ తరవాత సిగరెట్ కాల్చుకుంటూ సోఫాలో వాలితే, చలి వలన కలిగిన బాధ మాయమయ్యేది. నిర్మల వచ్చాక, హాట్ డ్రింక్స్ బంద్ అయ్యాయి... సిగరెట్లూ బాగా తగ్గిపోయాయి... వాటన్నిటిని మించిన హాయిని కలిగిస్తుంది నిర్మల సాహచర్యం!

నిర్మల!

నాలుగేళ్ళుగా టొరాంటోలో ఉద్యోగం చేస్తున్న మధు సెలవుపెట్టి ఇండియావెళ్ళినప్పుడు, అక్కయ్య గారి పక్కింటమ్మాయి నిర్మలను చూడగానే, అంత వరకు "ఇప్పుడే పెళ్ళి వద్దు" అంటున్న వాడల్లా సడెన్‌గా 'ఈ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలి' అనే నిర్ణయానికి వచ్చాడు.

నిర్మలలో ఆకర్షణ అందం కాదు. చామన ఛాయలో సామాన్యమైన రూపు రేఖలు ఆమెవి.

అప్పటికి ఎమ్. ఎ పాసయి కాలేజీ లెక్చరర్‌గా పని చేస్తున్నది నిర్మల. కేవలం డిగ్రీయే కాక, విద్య నేర్పిన ఉన్నత సంస్కారం ఉంది ఆమెలో. విజ్ఞానం, ఔన్నత్యం ఆమె ప్రతి మాటలోను, ప్రతి పనిలోను ప్రతిఫలిస్తున్నట్లే ఉంటాయి. ఎంతో నెమ్మదిగా ఉండే నిర్మల—మృదువుగా పారే నదీజలాల లోని తీయదనాన్ని గుర్తుతెచ్చే నిర్మల—మధుని ఆయస్కాంతం వలె ఆకర్షించింది. అక్కయ్య ద్వారా నిర్మల పెద్దలతో మంతనాలు సాగించాడు.

ఫారిన్‌లో ఉద్యోగం చేస్తున్నాడు—అందంగా ఉన్నాడు—ఏరి కోరి తన కూతురు కావాలని అడుగుతున్నాడు. ఈ సంబంధం బాగా నచ్చింది నిర్మల తల్లి తండ్రులకు. నిర్మలకూ ఏ అభ్యంతరం కనబడ లేదు. . . కాని ఒక మారు అతనితో ఒంటరిగా మాట్లాడాలనే కోరిక వ్యక్తపరిచింది. మధు అక్కయ్య బావగారూ తను ఇంట్లో ఏకాంతంగా కలుసుకునే

పిర్యాదు చేసింది.

కాస్సేపు మామూలు కబుర్లయినాక, తనకు పిహెచ్.డి. చేయాలనే కోరిక ఉన్నట్లు చెప్పింది నిర్మల. దానికి తన ప్రోత్సాహం తప్పక ఉంటుం దన్నాడు మధు.


"మన పెళ్ళికి ఒప్పుకో నిర్మలా. ఎన్ని షరతుల కయినా అంగీకరిస్తాను" అన్నాడు.

చిన్నగా నవ్వింది నిర్మల. "ఇవి షరతులు కావు. ఊరికే మనసులో మాట చెప్పుతున్నాను, అంతే."

మాటల్లో అడిగింది నిర్మల: "మీరు ఇన్నాళ్ళు పారిస్‌లో ఉన్నారు కదా, అక్కడి అమ్మాయి నెవరి నయినా పెళ్ళి చేసుకోవాలని ఎప్పుడూ అనుకోలేదా?"

"పెళ్ళంటే నూరేళ్ళ పంట కదా. భార్యా భర్తలు ఒకరి నొకరు అర్థం చేసుకుని, మనసులు కలిసి, ఆనందంగా వైవాహికజీవితం సాగించాలంటే, ఇద్దరూ ఒక బాక్‌గ్రౌండ్‌నుంచి వస్తేనే మంచిదని నా అభిప్రాయం. ఆంధ్రదేశంలో పుట్టి పెరిగిన మనిషిని నేను, ఆంధ్రుల ఆడపిల్లలోనే జీవితం పంచే


# అసలు విషయం వడ్డీ




ఒక్క అలహాబాద్ బ్యాంకు బహుమతి చెక్కులకే వడ్డీ లభిస్తుంది.
పసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పెట్టుబడి

దాని మీద వున్న విలువ కంటే ఎక్కువగానే బహుమతి నిస్తుంది. అలహాబాద్ బ్యాంకు బహుమతి చెక్కు భవిష్యత్తును తీర్చిదిద్దే పూలబాట.

* మీకు యిచ్చే వడ్డీ
  4% బహుమతి చెక్కు తేదీ నుండి 91 రోజుల తర్వాత డబ్బు తీసుకుంటే యిస్తారు.
  4.5% బహుమతి చెక్కు తేదీ నుండి 6 నెలల తర్వాత డబ్బు తీసుకుంటే యిస్తారు.
  6% బహుమతి చెక్కు తేదీ నుండి 1 సం॥ తర్వాత డబ్బు తీసుకుంటే యిస్తారు.
* కమీషన్ లేకుండా రూ॥ 1000/- వరకు ఎంత మొత్తానికైనా లభిస్తాయి.
* భారత దేశంలో మాకున్న బ్రాంచిలన్నింటిలోను లభిస్తాయి మరియు మార్చు కొనవచ్చును

అలహాబాద్ బ్యాంక్
మీ స్వంత బ్యాంక్
(ఇది భారత ప్రభుత్వ సంస్థ)

"నేను సియాంగ్రాయి టెన్నిస్ ఆడటానికి ఒక క్లబ్‌కి వెళుతూండే వాడిని. ఆ క్లబ్‌లో స్టెనిస్ట్‌గా పని చేసేది జానెట్. మా ఇద్దరికీ కొంత పరిచయ మయినాక ఆమె 'డైవర్స్' తీసుకున్న దని తెలిసింది. అప్పుడప్పుడు ఇద్దరం కలిసి సినిమాలకు, షికార్లకు వెళుతూ ఉండేవాళ్ళం. ఒక నాటి సమ్మర్‌లో బోటింగ్‌కి వెళుతూ జానెట్‌ని పిలుచుకు వెళ్ళాను. రోజంతా బోటులో తిరిగాక చీకటి పడే వేళకు, బోట్ క్లబ్‌లో బోట్‌ని అప్పగించేసి, జానెట్‌ని తన అపార్ట్‌మెంట్ దగ్గర దింపటానికి కార్లో తీసుకు వెళుతూ లోపలికో, ఇదే నా ఇల్లు అంటూ తన బిల్డింగ్‌ని చూపించాను.

అంతవరకు మే మిద్దరం ఒకరి ఇళ్ళకు ఒకరం వెళ్ళలేదు. 'ఒక నిమిషం లోపలికి వస్తావా? డ్రింక్ ఇస్తాను, అలసటగా లేదూ?' అంటూ ఆహ్వానించాను. జానెట్ సరేనన్నది.

లోపలికి వచ్చాక డ్రింక్స్ తాగుతూ, కబుర్లు చెప్పుకుంటూ గడిపాం కొంత సేపు. నాకు పిలిచేళ్ళ




వయస్సు... జానెట్ బహుశా నా కంటే రెండు, మూడేళ్ళు పెద్దదేమో... ఇద్దరం యౌవ్వనంతో ఉన్నాం... అంతవరకు నా ఇంటికి ఒక ఆడపిల్ల రావటమనేది జరగలేదు... ఇండియాలో కాని, ఈ దేశంలో కాని ఏ అమ్మాయీ నా కంత సన్నిహిత మవలేదు. . . . ఏవేవో కోరికలు. . . 'జానెట్, ఈ రాత్రికి ఇక్కడ ఉండిపోతావా?' సందేహిస్తూ అన్నాను.

జానెట్ ఏ అభ్యంతరమూ చెప్పలేదు. నవ్వుతూ నా చేతుల్లో వాలిపోయింది.

నేను జానెట్ని ప్రేమించ లేదు. ఆమె పట్ల నాకు కలిగింది కేవలం శారీరకమైన ఆకర్షణ. జానెట్కూ నా పట్ల ప్రేమ ఏమీ లేదు. ఆమె ఎవరితోనో అయిన పెళ్ళి, విడాకులు కూడా అయ్యాయి. ఇద్దరమూ నిష్పక్షపాతులం. పూర్తిగా విశృంఖలమైన ఆలోచనా రీతులు మావి. అందువల్ల పెళ్ళి చేసుకోవాలని, మా మధ్య శాశ్వతమైన బంధం ఏర్పరుచుకోవాలని ఇద్దరమూ ఎప్పుడూ అనుకో లేదు. కాని కలిసి ఉండటం ఇద్దరికీ సరదా గానే ఉంది. మా సంబంధం తాత్కాలికమని తెలుసు. ఈ దేశంలో ఇలాంటివి తరచు జరిగేవే. మర్నాడు జానెట్ తన అపార్ట్‌మెంట్ ఖాళీ చేసి ఇక్కడికే వచ్చేసింది. ఇద్దరి మధ్య స్నేహభావం తప్ప మరేదీ లేదని. సరదా అనిపించినన్నాళ్ళు మాత్రమే కలిసి ఉండాలని నిశ్చయించుకున్నాం మొదటే.

కలిసి ఉండటం మొదలు పెట్టిన మూడు, నాలుగు నెలలకే నాకు మొహం మొత్తింది. శారీరకంగా తప్ప మరే విధంగానూ మేము దగ్గరవలేక పోయాము. నా జానెట్‌తో చెప్పటానికి మొహమాటం పడ్డాను. తన పరిస్థితీ అంతే అనుకుంటా. ఈ లోగా మా చెల్లెలి పెళ్ళి స్థిరపడిందని, త్వరలో రమ్మని ఇండియా నుంచి లెటర్ వచ్చింది. నాలుగేళ్ళ తర్వాత స్వదేశానికి వెళ్ళటం— లీవు పెట్టేసి ప్రయాణ సన్నాహాలు చేసుకున్నాను. జానెట్‌కి ఆ సమయంలోనే గవర్నమెంట్‌లో టైపిస్ట్‌గా జాబ్ దొరకటంతో క్లబ్‌లో జాబ్ రిజైన్ చేసింది. కొత్త ఆఫీసుకి నా ఇల్లు దూరంగా ఉందనే మిషతో ఊరికి మరో చివర అపార్ట్‌మెంట్ తీసుకుని వెళ్ళి పోయింది. నేను ఇండియా వెళ్ళటం, జానెట్ నా ఇంటినుంచి వెళ్ళిపోవటం ఒకే వారం జరిగాయి.

విడిపోతున్నందుకు ఇద్దరమూ విచారించ లేదు. మా ఇద్దరి మధ్యా ఏదయినా అనుబంధం ఉంటేగా? సరదాగా మొదలైన స్నేహం సరదాగానే ముగిసింది. ఇటువంటిది ఈ దేశంలో అసహజం లేదని ముందే చెప్పాను.

నిర్మలా! ఇదీకథ. నీతో పరిచయం కావడానికి చాలా రోజుల క్రితమే నా జీవితంలో నించి జానెట్ నిష్క్రమించింది. నిన్ను చూసిన నాటినుంచి నీవే నా జీవనజ్యోతి వని భావించాను. నిన్నే ఆరాధించాను. జానెట్ విషయం నీతో చెబుదామా అనుకున్నాను మొదట్లో. . కాని జరిగిపోయిన విషయాన్ని తిరిగి తోడటంలో అర్థం కనిపించక ఊరుకున్నాను. ఇవ్వాళ చెప్పవలసిన అవసరం వచ్చింది.

నిర్మలా, నీతి నియమాలకు నీ వెంత ప్రాధాన్యత నిస్తావో నాకు తెలుసు. పెళ్ళికాకముందే మరొక స్త్రీతో సంసర్గం ఏర్పరచుకోవటం తప్పే! కాని నేను జానెట్‌ని బలవంత పెట్టలేదు. ఆమే మనస్ఫూర్తిగా ఇష్టపడి నా ఇంటికి వచ్చింది. ఎంజాయ్ చేయటానికి కలిగిన అవకాశం నేను వినియోగించుకున్నాను. అంతే! అప్పట్లో నాలో ఇక్కడి జీవన విధానాల పట్ల ఒక ఆకర్షణ ఉండేది.... ఇప్పుడు బహుశా ఆ విధంగా ప్రవర్తించను కుంటా . . . . జరిగినది సానుభూతితో అర్థం చేసుకుని ఏ అనుమానాలు పెట్టుకోకుండా ఉండగలవా? చెప్పు, నిర్మలా!"

"నేనేం చెప్పలేను.... ఏమీ చెప్పలేను..." హీనస్వరంతో అంటూ శరీరం తూలి పడిపోతున్నట్లు అనిపిస్తుంటే, ఆధారం కోసం గాజు తలుపుకి ముఖం ఆనించింది.

బయట మంచు కురుస్తూనే ఉంది.

"నిర్మలా! నిర్మలా! పడిపోతావేమో.." కంగారుగా ఒక్క అంగలో దాన్ని చేరుకుని, భుజాలు పట్టుకుని సరిగా నిలబెడుతూ, తీసుకువచ్చి సోఫాలో కూర్చోబెట్టాడు. ఫ్రిజ్‌లోనించి చల్లని నీరు తీసుకువచ్చి ముఖం తుడిచి తాగించాడు. కొంత తేరుకున్న నిర్మల చాలాసేపు కళ్ళు మూసుకుని కూర్చుంది. తరవాత నెమ్మదిగా అంది:

"వెళ్ళి పడుకోకూడదూ? చాలా టైము అయింది."

"నువ్వూ రా! పడుకుందాం" అన్నాడు మధు.

"ప్లీజ్, ఏమీ అనుకోవద్దు — ఈ రాత్రికి ఇక్కడే సోఫాలో పడుకుంటాను." అభ్యర్థిస్తున్నట్లు చూసింది.

ఒక్క క్షణం అతని ముఖం వివర్ణమైంది. అంతలోనే తమాయించుకుని "నీవు బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపడుకో నిర్మలా! నేను ఇక్కడ పడుకుంటాను" అన్నాడు.

మెల్లిగా లేచి లోనికి వెళ్ళింది.

నాలుగైదు రోజులు ఇద్దరి మధ్య ముభావంగా గడిచాయి. నిర్మల వైఖరి గమనిస్తూ మధు ఏమీ మాట్లాడలేక పోతున్నాడు.

ఆరోజు ఆదివారం.

ఆగిపోయిందనిపించిన 'స్నోఫాల్' తిరిగి మొదలయింది ఆ ఉదయం నుండి. తొమ్మిది గంటలయినా తెల్లవారనట్లే మసక చీకటిగా ఉంది.

బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటున్నప్పుడు నిర్మల చిన్నగా అంది: "నాకు యూనివర్శిటీ లేడీస్ హాస్టల్‌లో గది దొరికింది. ఈరోజు వెళ్ళిపోతున్నాను."

"అదేమిటి?!"

"క్షమించండి, మనం విడిపోవటం మంచిదనుకుంటా."

"నిర్మలా . . . . ఏమిటా మాటలు?"

"నాతో పెళ్ళికి ముందు మీకు మరొక స్త్రీతో సంపర్కం ఉన్నదనే నిజం నన్ను తినేస్తున్నది. పవిత్రత స్త్రీ, పురుషు లిద్దరికీ ముఖ్యమే."

"నిర్మలా! నీ కంతా చెప్పాను. జానెట్‌ని నేను ఎన్నడూ ప్రేమించలేదు. పెళ్ళి చేసుకోవాలనుకోలేదు. మోసం చేయలేదు. ప్రేమించినదీ, జీవితం

## బలహీనత

**యవ్వనంలో మనల్ని అతిగా నమ్ముతాము వృద్ధాప్యంలో ఇతరుల్ని అసలు నమ్మలేము యవ్వనంలో ఉద్రేకం, వృద్ధాప్యంలో పిరికితనం మానవ లక్షణాలు. —కోల్టన్**

పంచుకోవాలని కోరుకున్నదీ నిన్నే . . జానెట్ విషయం నీకు ముందుగా చెప్పక పోవటం తప్పు అయితే క్షమించు....."

"ముందుగా చెప్పలేదని కాదు నా బాధ. . జానెట్‌ను పెళ్ళి చేసుకుంటానని, ఆ ఉద్దేశం ఏమాత్రం లేకపోయినా — శారీరకంగా అనుభవించారు. . దాన్ని నా మనసు సమర్థించలేక పోతున్నది. క్షణికోద్రేకానికి లొంగిపోయి పొరపాటు జరిగితే సరిదిద్దుకోగలమేమో . . . ఇది అలాగా కాదు."

"అందుకని మనం విడిపోతే, మన జీవితాల సంగతేమిటి, నిర్మలా? నువ్వు లేని జీవితం తలుచుకోవటానికే శూన్యం అనిపిస్తున్నది."

"మీరు లేకపోతే నా జీవితమూ అంతే నండీ!.. కాని తప్పదు! జరిగింది మరచిపోవాలని ప్రయత్నించినా, సాధ్యం కావటం లేదు. ఆ బెడ్‌మీద.. మనిద్దరం స్వర్గసుఖ మనుభవించిన ఆ బెడ్‌మీదే కదా మీరు, జానెట్ కలిసి పడుకున్నది?" ఆమె స్వరంలో కోపం లేదు. విషాదం ఉంది. "ఈ చేతులే కదూ జానెట్‌ని ఆలింగనం చేసుకున్నాయి? ఆ పెదవులే కదా, ఆమెను ముద్దు పెట్టుకున్నాయి? మధూ! నేను కాంప్రమైజ్ . . . నాకు చేత కాదు. . . ." ముఖాన్ని చేతులతో కప్పుకుంది.

"క్షమించే ఔదార్యం నీలో లేదా, నిర్మలా?"

ఆమెకు గొంతులో ఎవరో వేళ్ళు గుచ్చుకుంటున్న భావన. ఎలాగో తలెత్తి చూసింది. "సారీ, మధూ! మీ పైన నాకేం కోపం లేదు. అందువల్ల మన మధ్య క్షమ ప్రసక్తే లేదు.. . . నేను మరీ ఛాదస్తంగా ఆలోచిస్తున్నానేమో! కాని ఏం చేయను? నాకు నేను నచ్చచెప్పుకోలేకపోతున్నాను.... నా శరీరమూ, మనసు కూడా మీతో కాపురం చేయటానికి ఎదురు తిరుగుతున్నాయి. మధూ! పగిలిపోయిన అద్దం ముక్కల్నీ తిరిగి అతికించి, పగలని అద్దం లాగే ఉందిలే అనుకోలేను నేను. నాకయితే పగలని అద్దమే కావాలి, లేదా, అసలు అద్దమే వద్దు అనే తీరు నాది . . . "

"ఇలా వెళ్ళిపోవటం వలన నా జీవితం మరింత చీకటవుతున్నది. కానీ వేరే దారి కనిపించదు." దుఃఖం ముంచుకు వచ్చింది ఆమెకి.

నిర్మలను తీసుకుని టాక్సీ వెళ్ళిపోతుంటే, 'పగిలిన అద్దం... చెదిరిన ప్రతిబింబాలు ... ఇవేగా ఇక నాకు మిగిలినవి! మనసు మార్చుకుని తిరిగి వస్తావేమోనని ఎదురు చూడటం తప్ప నేనేం చేయగలను' అనుకున్నాడు. మధు కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

మంచు కురుస్తూనే ఉంది. ✱